పెళ్ళిచూపు లయ్యాయి అబ్బాయి కంటికి అమ్మాయి మెల్లకన్ను నచ్చింది.

కారునలుపు అమ్మాయికన్నా అమ్మాయి తెస్తున్న కారు నచ్చింది.

అందాన్ని కొరుక్కుతినలేమన్న సత్యం ఎంతగానో నచ్చింది. అమ్మాయి మెట్రిక్ తప్పినా ఆమె తెస్తున్న కట్నం యింకా యింకా నచ్చింది.



# అరకాసులో తిరకాసు

అబ్బాయి తండ్రికి అమ్మాయి బాబు డాబా నచ్చింది. ఇంటిముందున్న కొత్త స్కూటర్ దాబుగా వుంది. ఇంట్లో ఫ్రిజు యింకా బాగుంది.

అమ్మాయికన్నా అమ్మాయితల్లి మెడలో వున్న కాసులపేరు నచ్చింది అబ్బాయి తల్లికి. అయినపేటల గొలుసు అంతకంటే బాగా నచ్చింది. నడుముకి వున్న వడ్డాణం మరీమరీ నచ్చింది. ఆమె చెవులకున్న ఎర్ర రాళ్ళ జుంకాలు జత యింకెంతగానో నచ్చింది.

అబ్బాయికన్నా తన అభిమాన హీరో అమితాబ్ జుట్టులా వున్న అబ్బాయి జుట్టు నచ్చింది అమ్మాయికి. అబ్బాయిలో వున్న కృష్ణంరాజు పొడుగు, కృష్ణ మూతి, రామారావు ఛాతీ, నాగేశ్వరరావు మీసకట్టు ఎంతగానో నచ్చాయి. తను రోజస్తమానూ చదివే సినిమా పత్రికలోని హీరోల పోజుల కలగలుపు అబ్బాయిలో వుండటం అమ్మాయికి మరింత నచ్చింది.

అమ్మాయి అన్నకు అబ్బాయిలో వున్న వన్నీ నచ్చాయి. యూనివర్సిటీలో చేరినప్పటి నుంచీ అబ్బాయి తనింటికి పెళ్ళిచూపుల కొరకు వచ్చే వరకూ మరింత నచ్చాడు. కాని వచ్చిన తర్వాతనే అతని ప్రవర్తన నచ్చలేదు. అరకాసు బంగారం దగ్గర అబ్బాయివాళ్ళు పెట్టిన తిరకాసు అసలే నచ్చలేదు.

అబ్బాయి రవణైతే అమ్మాయి అన్న రీడర్ రావు అవుతాడు. కనీసం రవణైనా కల్పించుకుని తలిదండ్రులకు నచ్చచెప్పక పోవడం రీడర్ రావుకి ఎందుకో నచ్చలేదు.

అవునుమరి అసలు రవణని ఎప్పుడూ స్టూడెంట్‌లా చూడనేలేదు రీడర్ రావు పాపం! కులం కలిసినదని తెలిసినప్పటి నుంచీ స్కూటర్‌మీద ఎక్కించుకుని వూరేగేవాడు. హాస్టల్‌కి కూడా లిఫ్టిచ్చేవాడు. వడ్డీలేకుండా డబ్బు అప్పుకూడా యిచ్చేవాడు. తన భార్యని వరసపెట్టి పిలిచినా అభ్యంతరం చెప్పేవాడు కాదు. సెమిస్టర్ సిస్టమే కాబట్టి రవణ పరీక్షలు ఎపుడు పెట్టమంటే అపుడు పెట్టేవాడు పరీక్షలు.

అంతెందుకు?

ఓ రోజు ఓ చాప్టర్ మీద తమ మిడ్ సెమిస్టర్ పెడదామనుకున్నాడు. క్రితం రోజు రెండో ఆట సినిమాకెళ్ళిన రవణ ఓ పేరా మాత్రమే చదివానన్నాడు. అందుకే మర్నాడు ఆ పేరానే యిచ్చి "అవునా, కాదా" అని చిన్న చిన్న ప్రశ్నల్ని పదిరాసి

ఆ యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేట్ సైన్సు పరీక్షల్లో కొత్త పద్ధతి ప్రవేశ పెట్టాడు రీడర్ రావు. ఫైనల్ పరీక్షల్లో కూడా రవణ మొహం వేలాడేసినపుడు టైపుచేసిన ప్రశ్నలకుబదులు మరో అయిదు ప్రశ్నలు బోర్డుమీద రాస్తే రవణ మొహం సంతోషంతో వెలగడం రీడర్ రావుకి యింకాగుర్తు. ఒకోసారి ప్రశ్నలురాసి ఆఫీసులో టైపు చేయించమని రవణకే యిచ్చేవాడు రీడర్ రావు.

రవణంటే అంత నమ్మకం ఆయనకు. రవణకు మితిమీరి సహాయం చేస్తున్నాడని మిగతా లెక్చరర్లు సణిగినా, హెడ్ ఆఫ్ది డిపార్టుమెంట్ వార్నింగ్ యిచ్చినా లెక్క చేయలేదాయన ఎందుకు?

అవును ఎందుకు?

చెల్లెలి మొగుడుకోసం!

కాని ఉచ్చులో రవణ చిక్కకపోవడం రీడర్‌రావుకి నచ్చలేదు.





MARKETED BY:- స్పెక్ట్రమ్ ఎలక్ట్రానిక్స్ ఫోన్: 64015
రామమందిరం రోడ్ * గవర్నర్‌పేట * విజయవాడ-2

రాఘ్వాల్® (చర్మవ్యాధులకు)
తామర, గజ్జి, దురదలు, తొడలయందు ఒరుపులు, తెల్లమచ్చలు, అరిచేతులు, ఒరుపులు పాదాలపగుళ్లు మాన్పును.

సీతాంజన్® (పెయిన్ బామ్)
రొంప, జలుబు, తలనొప్పి, కీళ్లనొప్పులు, వాతనొప్పులు, బెణుకునొప్పులను తగ్గించును

అన్నిషాపులయందు లభించును
తయారు:- శ్రీరామ ఆయుర్వేద నిలయం (Regd)
కత్తిపూడి-533455. తూ॥ గో॥ జిల్లా (ఆం॥ప్ర)
సౌత్ ఇండియన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్. పార్కు రోడ్డు. విజయవాడ-1

# ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## బహుమతుల స్కీము గడువు పొడిగింపు

మా అభిమానుల అభ్యర్థనను పురస్కరించుకొని మేము యిదివరలో ప్రకటించిన బహుమతుల స్కీము గడువు నవంబరు 30వ తేదీ వరకు పొడిగించడమైనది. ఈ పథకంలో పాల్గొనదలచినవారు ఈ సదవకాశాన్ని వినియోగించుకొనగలరని ఆశిస్తున్నాము.

మార్కెటింగ్ మేనేజర్


అందుకే మనిషిముందుగా మర్చిపోయేది యితరులు తనకు చేసిన ఉపకారమన్న నిజం నచ్చింది రీడర్ రావుకి. డిగ్రీ రానంత వరకూ కుర్రాళ్ళు వెట్టిచాకిరీ చేస్తారు. తర్వాత నెత్తిమీద మొత్తారు అన్న సూక్తి మరీ నచ్చిందిప్పుడు.

అయినా అరకాసులో తిరకాసురావాల్సిన అవసరం కనపడలేదు రావుకి. అమ్మాయి ఒంటిమీద అయిదున్నర కాసుల బంగారం పెడతామన్నారు. అయిదు కాసుల బంగారం అమ్మాయి ఒంటిమీదే వుంది. అమ్మాయి మీదే కాబట్టి అమ్మాయి బంగారం కూడా మీదే. ఇహపోతే మిగిలిన అరకాసు అబ్బాయికి ఎపుడో ముట్టిందిగా అంటే—

"టాట్ మాటంటే మాటే. ఆ అరకాసు బంగారంకూడా పెట్టి తీరాలని" అబ్బాయి తండ్రి పట్టుపట్టడం అసలు నచ్చలేదు రీడర్ రావుకి.

"మీరనేవి బావుందండోయ్. ఇదే మాట "స్టాటిస్టిక్స్" లెక్చరర్ కూడా అన్నారు. ససేమిరా కాదన్నాను. మా అబ్బాయికి కావాలని మార్కులు వేసి, గోల్డ్ మెడల్స్ యిప్పించిన వారంతా మావాణ్ణి అల్లుణ్ణి చేసుకోవాలని పట్టుబడితే ఆఖరికి మావాడు జైల్లో గవర్నమెంట్‌కి అల్లుడై పోయేటట్టు వున్నాడు" అని అబ్బాయి తండ్రి అదోలా నవ్వడం అసలే నచ్చలేదు లీడర్ రావుకి.

"మీ యింట్లో కొశ్చన్ పేపర్లు నేను అవుట్ చేసినట్టుగాని. నాకు మీరు కావాలని ఎక్కువ మార్కులు వేశారనిగాని. నాకు మీరు గోల్డ్ మెడలు. మీ యింటికి అల్లుణ్ణి చేసుకోవాలనే ఉద్దేశంతో యిచ్చారని, బయటకు మీరు చెప్పుకోగల్రా ? ఈ సంగతి మాకు చెప్పారు కాబట్టి సరిపోయింది. ఇంకెవరికయినా చెప్పారంటే చెప్పుచ్చుకుని కొడతారు. యూనివర్శిటీలో కుర్రాళ్ళకు తెలిస్తే మీ కాలో, చెయ్యో తీసేస్తారు. అయినా అరకాసుకి ఛీ ఛీ యింత తిరకాసు అనవసరం" అని రవణ అనడం అసలు అసలు అసలు నచ్చలేదు రీడర్ రావుకి.

—పిప్పళ్ల సూర్యప్రకాశరావు

